ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:25.05.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదవ్యతిరేక పోరాటంగా మన దేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త నమ్మకాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. సంగారెడ్డి జిల్లా డ్రోన్ దీదీలను స్కై వారియర్స్ గా ప్రధానమంత్రి మోదీ అభినందించారు. వ్యవసాయ పనుల్లో వారి నైపుణ్యాన్ని ప్రశంసించారు.
3. రాష్ట్ర నీటి ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ ఆరోపించింది.
4. రాష్ట్రంలోని 20 పైగా జిల్లాల్లో వచ్చే 3 రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు హెచ్చరించారు.

............................................................

**మన్ కీ బాత్**

ఉగ్రవాదవ్యతిరేక పోరాటం గా మన దేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త నమ్మకాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆకాశవాణి ద్వారా ఈరోజు మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి ప్రసంగించారు. ఆపరేషన్ సింధూర్ లో భారత సాయుధ దళాలు ప్రదర్శించిన పరాక్రమాన్ని మోదీ ప్రశంసించారు. సరిహద్దు దాటి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంలో భారత సైన్యం ప్రదర్శించిన

ఖచ్చితత్వాన్ని మోదీ కొనియాడారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం సంఘటిత మైందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు.

బైట్ సింధూర్ ......

ఆపరేషన్ సిందూర్ విజయం దేశమంతటా భక్తిభావం నింపిందని, త్రివర్ణ పతాకలు చేపట్టి సైన్యానికి అభినందనలు తెలియచేయడానికి పల్లెల నుంచి మహా నగరాల వరకు ప్రజలు కదలి వచ్చారని మోదీ తెలిపారు. భారత్ లో తయారు చేసిన ఆయుధాలు, పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో ఉగ్రవాద స్థావరాలను భారత సైనికులు శౌర్యపరాక్రమంతో ధ్వంసం చేశాయని, ఇందులో ఆత్మ నిర్భర్ భారత్ దార్శనికత ఉందని అన్నారు.

బైట్ తిరంగా.........

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా కాటేఝురి గ్రామానికి తొలిసారిగా బస్సు సదుపాయం లభించిందని ప్రధానమంత్రి తెలిపారు. మావోయిస్టు హింసతో ప్రభావితం అయిన ఈ గ్రామానికి అంతకు ముందు బస్సు సదుపాయం లేదని చెప్పారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో వచ్చిన మార్పు చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా కనిపిస్తోందని, ఇక్కడ పరిస్థితులు వేగంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ప్రధానమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

బైట్ మావోయిజం ............

దంతెవాడ జిల్లాలో 10, 12వ తరగతుల పరీక్షా ఫలితాల పై ప్రధానమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు మావోయిజం తీవ్ర స్థాయిలో ఉన్న దంతెవాడలో ఇప్పుడు విద్యా రంగంలో ప్రగతి కనిపిస్తోందని అన్నారు. డ్రోన్ దీదీలు గురించి ప్రధానమంత్రి మోదీ ప్రస్తావిస్తూ.... తెలంగాణా రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా మహిళలు డ్రోన్ ల సహాయంతో 50 ఎకరాల సాగు విస్తీర్ణంలో మందుల పిచికారీ చేశారన్నారు. వారు స్కై వారియర్స్ గా గుర్తింపు పొందారని అభినందించారు.

**బైట్ డ్రోన్ దీదీ..........**

వచ్చే నెల 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం లో జరగబోయే యోగాంధ్ర కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు మోదీ వెల్లడించారు.

బైట్ ఐవైడి.................

గుజరాత్ లోని గిర్ లో కేవలం ఐదేళ్ళ లో సింహాల సంఖ్య 674 నుండి 891 కు చేరుకుందని చెప్పిన ప్రధానమంత్రి, ఆసియా సింహాల సంఖ్యలో పెరుగుదల, సమాజంలో యాజమాన్యభావనను నిరూపిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన రైజింగ్ నార్త్ ఈస్ట్ సదస్సును ప్రస్తావిస్తూ, ఈశాన్య ప్రాంతం అసాధారణమైందని మోదీ అన్నారు. ఓ పశువైద్యుడు ప్రారంభించిన క్రాఫ్టెడ్ ఫైబర్స్ గురించి ప్రస్తావిస్తూ.... సిక్కిం సంప్రదాయం, నేత కళ, నేటి ఫ్యాషన్ ఆలోచన – కలయికగా అభివర్ణించారు. స్థానిక యువతకు శిక్షణ కూడా అందిస్తున్నట్లు చెప్పారు. దేవదారు చెట్ల ఎండిన బెరడు నుండి అద్భుతమైన కళారూపాలు తయారుచేస్తున్న ఉత్తరాఖండ్ హల్ద్ వానీ కు చెందిన 65 ఏళ్ళ జీవన్ జోషి గురించి కూడా మోదీ ప్రస్తావించారు.

ఇటీవల జరుపుకున్న 'ప్రపంచ తేనెటీగల దినోత్సవం ' గురించి ప్రస్తావిస్తూ, పదకొండేళ్లుగా దేశంలో తీపి విప్లవం నెలకొందని అన్నారు. “సోన్ హనీ” పేరుతో ఛత్తీస్ గడ్ లోని కోరియా జిల్లాకు చెందిన ఆదివాసి రైతులు స్వచ్ఛమైన సేంద్రీయ తేనే బ్రాండును సృష్టించారని ఉదహరించారు.

కొన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 'చక్కెర బోర్డులు' గురించి, పిల్లల్లో ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాట్లు, ఆరోగ్యకరమైన భారత్ నిర్మాణంలో ఫిట్ ఇండియా ప్రచారం వంటి అంశాలను ప్రస్తావించారు. పరిశుభ్రత గురించి ప్రధానమంత్రి మాట్లాడుతూ.... ప్రపంచంలో అత్యంత క్లిష్టమైన మౌంట్ మకాల్ శిఖరం అధిరోహించిన ఐటిబిపి బృందం సభ్యులను ఉదహరణగా చెప్పారు. వారు 150 కిలోల పైగా నాన్-బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను కిందికి తెచ్చారని తెలిపారు. కాగితపు వ్యర్థాలు, రీసైకింగ్ గురించి కూడా ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈ రంగంలో అనేక భారత అంకుర పరిశ్రమలు అద్భుతంగా పని చేస్తున్నాయని చెపుతూ ....

ప్రతి ఒక్కరూ పేపర్ రీస్లైకింగ్ గురించి ఆలోచించలసిన అవసరం వుందని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. .

ఎన్ ఎస్ డి

**REACTIONS**

సంగారెడ్డి జిల్లా లో వ్యవసాయ పనుల కోసం డ్రోన్ల వినియోగానికి శిక్షణ పొందిన డ్రోన్ దీదీలు ప్రధానమంత్రి తన మన్ కీ బాత్ ప్రసంగంలో తమ విజయం గురించి ప్రస్తావించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తమ గురించి ప్రధానమంత్రి మాట్లాడడం ఎంతో గర్వంగా ఉందని భవానీ, విజయలక్ష్మి అంటున్నారు,

**బైట్స్ ....... భవాని, విజయ లక్ష్మి**

**ఎం కె బి రియాక్షన్**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం పై పలువురి స్పందన

బైట్స్ .............

**అనౌన్స్ మెంట్**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి ఈ రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తుంది.

**కిషన్ రెడ్డి:**

దేశంపై జరిగే ప్రతి దాడికి భారత్ వంద రెట్లతో ప్రతీకారం తీర్చుకుంటుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో ఈ ఉదయం సనత్ నగర్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ప్రసంగం వీక్షించిన అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన ఐక్యమైన సమాజం నిర్మించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. మన్ కీ బాత్ కార్యక్రమం ప్రజల్లో అవగాహన, ఐక్యతా భావం కల్పిస్తుందని కిషన్ రెడ్డి అన్నారు.

ఎమ్ ఎస్ ఎల్

**BRS-WATER**

రాష్ట్ర నీటి ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు ఈరోజు ఆరోపించారు. ఈరోజు హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ….. ఆంధ్రప్రదేశ్‌లోని బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి జలాలను తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

MSL

**WEATHER :**

రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల ఈ రోజు ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రానున్న 3 రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 5 నుండి 7 డిగ్రీల మేర తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేసారు. వచ్చే 3 రోజులు రాష్ట్రంలోని 20కి పైగా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. ఈ మేరకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

PN



**MKB:** Prime Minister Narendra Modi today stated that Operation Sindoor has lent a new confidence and enthusiasm to the fight against terrorism across the world. Addressing the nation in his Mann Ki Baat programme on Akashvani, Mr Modi praised the valour displayed by armed forces during Operation Sindoor. He lauded the precision and accuracy with which armed forces destroyed the terrorist hideouts across the border. He said the whole country is united against terrorism today and filled with resolve to end it. **(SOUNDBYTE - SINDOOR)**

He added that this has infused the whole country with a sense of patriotism, and has painted it in the hues of the tricolour. Mr Modi also stressed that Indian soldiers destroyed terror bases with indomitable courage, with weapons, equipment

and technology made in India. He said this also included the resolve of 'Atmanirbhar Bharat'. **(SOUNDBYTE - TIRANGA)**

The Prime Minister shared that a bus has reached Gadchiroli's Katejhari village for the first time. He said a bus could never ply to the village earlier, as this village was affected by Maoist violence. He expressed satisfaction that change in Katejhari is being felt in the surrounding region and the situation is becoming normal rapidly. ***(SOUNDBYTE - MAOISM) ***

He also expressed happiness that the results of Dantewada district in the 10th and 12th standard examinations have been excellent. He expressed pride that the flag of education is flying high in Dantewada, where Maoism was once at its peak.

Touching upon the subject of Drone Didis, Prime Minister said women in Sangareddy district of Telangana are spraying pesticides on 50 acres of land with the help of drones and said they are not known as 'drone operators' but as 'sky warriors'. **(SOUNDBYTE – DRONE DIDI)**

He further informed that he will take part in the Yogandhra event to be taken place in Visakhapatnam on the Internation Yoga Day on 21st next month.

**(SOUNDBYTE - IYD)**

The Prime Minister also shared with the people that the population of lions in Gir, Gujarat has increased from 674 to 891 in just five years. He noted that the rise in the population of the Asiatic Lion shows that a sense of ownership in the society leads to results. (Cont…)



Speaking about the recently organised Rising North East Summit, Mr Modi said the North East is extraordinary. He mentioned the Crafted Fibers, saying it is a beautiful confluence of Sikkim's tradition, the art of weaving, and fashion. Started by a Veterinary Doctor, now it is providing training to local youth. He also

mentioned 65 year old Jeevan Joshi from Haldwani, Uttarakhand, who is creating beautiful art pieces from the dry bark of pine trees.

Talking about World Bee Day celebrated recently, the Prime Minister said, he observed that during the last 11 years, a sweet revolution has taken place in beekeeping in India. He gave the example of Korea district of Chhattisgarh, where tribal farmers have created a pure organic honey brand named 'Sonhani'.

Speaking about 'sugar boards' being installed in some schools he hailed the unique effort, saying it will prove to be very helpful in inculcating healthy lifestyle habits in children. He stated that Fit India is the foundation of a strong India. He also mentioned about cleanliness and cited an example of members of ITBP team, which climbed the world's most difficult peak, Mount Makalu and parallelly taken up mission 'cleanliness'. They brought down more than 150 kg of non-biodegradable waste. Modi also spoke about paper waste and recycling in today's episode and stressed the need for every person to think about paper recycling, saying many Indian Start-Ups are doing excellent work in this sector. NSD 19

-

**KISHAN REDDY:** Union Coal Mines Minister G Kishan Reddy today said the country will retaliate hundred time more for every attack on it. Speaking after watching Prime Minister Narendra Modi's Mann Ki Baat at Sanath Nagar in Hyderabad this morning, he emphasised the need for building an united, healthy society. He said the same was demonstrated during Operation Sindoor. Stating that the Mann ki Baat programme will make people united by creating awakening and asked everyone to implement the suggestion especially issues like Swachata, Yoga and Diabetis. –MSL 8